మాదకద్రవ్యాలను అరికట్టండి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

● అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 : మాదకద్రవ్యాలను అరికట్టాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల నిర్మూలన, ఇంటర్మీడియట్ పరీక్షలు, విద్యార్థుల హాజరు, ఒత్తిడికి గురికాకుండా చదువుకొన సాగింపుపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని డ్రగ్స్, మాదకద్రవ్యాలు, అన్ని రకాలా నార్కోటిక్స్‌పై జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో, పాఠశాలల్లో, కళాశాలల్లో, విస్తృతంగా అవగాహన కల్పిస్తూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని సంబంధిత పోలీస్, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఒత్తిడి లేని చదువును అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డీఈవో రమేశ్‌కుమార్, డీఎం హెచ్‌వో స్వరాజ్యలక్ష్మి, డీడీ బ్లూవో రాజేశ్వరి, సంబంధిత శాఖల అధికారులు, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

రైతులను సన్మానిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, డిసెంబర్ 23 : మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయం చేయాలన్నారు. ప్రతిఏడాది 23వ తేదీన జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సుస్థిర వ్యవసాయంపై శిక్షణ, అనుబంధ రంగాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజశేఖర్, ఆదిశంకర్, రామకృష్ణ ఉన్నారు.

అవకతవకలకు పాల్పడితే సహించేది లేదు

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 23 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మాడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కల్పన భాస్కర్ గౌడ్, కమీషనర్ నరేష్ బాబుతో పాటు కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

రైతులకు పెద్దపీట

బిజినేపల్లి, డిసెంబర్ 23 : ప్రభుత్వం రైతులకు పెద్దపీటవేస్తుందని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. కీమ్యాతండా పరిధిలోని కేతరబండతండానుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు హెచ్‌డీఎఫ్ నుంచి సీసీరోడ్డు పనులకు భూమిపూజ, 56మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ డీఈ జవహర్ బాబు, హార్టికల్చర్ జిల్లాఇన్‌చార్జి జగన్, తాసీల్దార్ శ్రీరాములు, ఏవో నీతి ఉన్నారు.

అన్నివిధాలా అభివృద్ధి చేస్తా..



వంతెన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, డిసెంబర్ 23 : మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పేర్కొన్నారు. వంగూరు-వెలుమలపల్లి మధ్యన మంజూరైన రూ. 2.18 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రూ.50 లక్షలతో సమావేశహాలు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పండిత్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఆర్ డీఈ చంద్రకళ, తాసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిరుత సంచారంపై అప్రమత్తంగా ఉండాలి

కోడేరు, డిసెంబర్ 23 : మండలంలోని జొన్నల బొగడ రిజర్వాయర్ సమీపంలో చిరుత సంచరిస్తున్నందున రైతులు, చేపల జాలర్లు, కాపర్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సాతాపూర్ రేంజ్‌బీట్ ఆఫీసర్ పర్వీన్‌బేగం పేర్కొన్నారు. చిరుత సంచరించిన ప్రదేశాలను సోమవారం సిబ్బందితో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. చేపల వేట జాలర్లు, చుట్టుగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. కాగా షెట్టర్ల వద్దనాలుగు నెలల కిందట దాదాపు 20కుక్కల వరకు ఉండేవని అవి ఇప్పుడు అన్ని కనిపించడం లేదని అందులో కేవలం రెండుకుక్కలు మాత్రమే ఉన్నాయన్నాని బీట్ ఆఫీసర్‌కు జాలర్లు తెలిపారు. ఇక్కడ ఉన్న చేపల వేట జాలర్లు చెబుతున్నారని దీనిని బట్టి పరిశీస్తే చిరుత మాత్రమే కుక్క మాంసంపై అత్యంత ఇష్టంగా తింటుందన్నారు. చిరుత మాత్రమే కుక్కలను వేటాడి తింటుందని నిర్ధారణకు వచ్చినట్లు ఆమె వివరించారు. ఆమె వెంట తిరుపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
★I, GOWNI SWAPNA KUMARI (Before Marriage), R/o. 2-4-25/2, Bhavani Nagar, Jogulamba Gadwal-509 125, TS. After Marriage My Name as Changed to NAIKI KAVITHA, W/o. Naiki Madan Mohan.
NT-327432

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా. Kappera Sudhakar S/o Kappera Dasharatham, aged 25 years, Occ: Agriculuture, R/o H.No.4-15, Rukmuddin gadda ,Marepally, Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయోదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential Plot No.120 North part in Yadagiri Valley, Phase -1, total extent 130 sq.yards, in Sy.No.311e/3, 311/a/2, 311e/1,314, 299 aa, 299 a-a-aa/2,(299/P,311&314), situated within the limits of Tandra Village, Kalwakurthy Mandal, Nagar kurnool. Dist.
Bounded by: East: Plot No.126, **West:** 40 ft road, **North:** plot no.119, **South:** Plot No.120 South part.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం

తప్పించుకున్న మొసలి..భయాందోళనలో ప్రజలు

కోడేరు, డిసెంబర్ 23 : ఓపెన్ బడిన బావిలో మొసలి సంచరిస్తున్న విషయాలను కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులకు తెలిపినా వారి నిర్లక్ష్యంతో బావిలో ఉన్న మొసలి పరారైన ఘటనా నర్సాయపల్లి శివారులో చోటుచేసుకున్నది. గ్రామస్థుల కథనం ప్రకారం.. రామకృష్ణ పొలంలో బావిలో మొసలి సంచరిండటంతో అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఈనెల 21, 22 తేదీల్లో బావిలో నీటిని బయటికి తీయడానికి మోటర్లను ఏర్పాటుచేసి నీటిని ఎత్తి పోయించారు. బురద ఎక్కువగా ఉండడంతో ఆదివారం రాత్రివరకు ప్రయత్నం చేసినా ఫలితం లేక పోవడంతో వెళ్లి పోయారు. దీంతో మొసలి రాత్రి సమయంలో బయటికి వెళ్లి పోయింది. సోమవారం అటవీ శాఖ అధికారి చంద్రశేఖర్ తమ సిబ్బందితో వచ్చి మొసలిని పట్టుకు నేందుకు ప్రయత్నం చేయగా అది అప్పటికే వెళ్లినట్లు తెలిసిపోయింది. దీంతో బిత్తర పోయిన అటవీ శాఖ అధికారులు చేసేదేమి లేక వెనుదిరిగి వెళ్లి పోయారు.

మహిళల్ని ఆర్థికంగా శక్తివంతులను చేయాలి

● కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్, చిత్రంలో అధికారులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 : జిల్లాలోని మహిళల్ని ఆర్థికంగా శక్తివంతుల్ని చేయాలని, మహిళా సంఘాల్లో లేని మహిళల్ని సభ్యులుగా చేర్చాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళా సాధికారత దిశగా చేపడుతున్న వివిధరకాలా ప్రభుత్వ పథకాలపై ఎంపీడీవోలు, డీపీఎంలు, ఏపీవోలు, ఈసీలు, ఏపీఎంలు, సీసీలు, గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బందికి సమీక్ష సమావేశంలో కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికోసం స్వయంసహాయక సంఘాలు తదితర వాటిద్వారా రుణాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా రాణించాలన్నారు. ప్రతిఇంట్లో మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ ఇల్లు సంతోషంగా ఉంటుందన్నారు. వారిని చూసి ఇతరులు సైతం ఆదర్శంగా తీసుకుంటారన్నారు. ఇందుకుగాను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సాధికారతదిశగా స్వయంసహాయక సంఘాలు, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేలా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లక్ష్యాలను 100శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం గ్రామీణాభివృద్ధికి సంబంధించి వివిధ పథకాల్లో 2024-25 నిర్దేశిత లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతిగ్రామంలో 18ఏండ్ల నుంచి 60ఏండ్లు మహిళలను స్వయం సహాయక సంఘాల్లో నూతనంగా సభ్యురాలుగా నమోదు ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించి సోషల్ ఆడిటింగ్ సామాజిక తనిఖీలను నిర్వహించి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తప్పుల్లేకుండా చూసుకోవాలని, సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ పెండింగ్ లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే వందశాతం పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 59 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితుల నుంచి 59 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సూపరింటెండెంట్ యూసుఫ్‌అలీ, మునీరుద్దీన్‌లు స్వీకరించారు. భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖాధికారులకు పంపించి పరిష్కారానికై ఆదేశించారు.

దుర్వాసనను అరికట్టండి

వెల్దండ, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల నుంచి మురుగు నీరు కాలనీలోకి రావడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణిలో తాసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రుడు, పీఆర్ ఎస్ఏ రేవంత్‌రెడ్డి, ఏవో శోభారాణి ఉన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు

వెల్దండ, డిసెంబర్ 23 : సబ్సిడీపై వరివిత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి శోభారాణి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1010 రకం వరి విత్తనాలు 28బస్తాలు అందుబాటులో ఉన్నాయని, వీటిధర సబ్సిడీ పోను రూ. 745 , కేఎన్‌ఎం 1638 రకం వరి విత్తనాలు 80బస్తాలు అందుబాటులో ఉన్నాయని, వీటి ధర ఒక్క బస్తాకు రూ.303 ఉంటుందని ఆమె తెలిపారు. మండలంలోని 8 క్లస్టర్లో అందుబాటులో ఉంచనున్నట్లు ఏవో తెలిపారు.

మెటల్ రోడ్డు పనులు ప్రారంభం

వెల్దండ, డిసెంబర్ 23 : మండలంలోని తిమ్మినోనిపల్లి నుంచి రాచూర్ గ్రామం వరకు రూ.80లక్షలతో చేపట్టే మెటల్ రోడ్డు పనులకు రాచూర్ మాజీ ఎంపీటీసీ, హరి కిషన్ సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఇంజనీర్స్ గోవింద్, సుధీర్ తదితరులు ఉన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

చారకొండ, డిసెంబర్ 23 : పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానిస్తూ వ్యాఖ్యానించిన కేంద్రహోం మంత్రి అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రాంగౌడ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌ను అవమానించడం దారుణమన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, నాయకులు శివ, మహేందర్, లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ లోన్లు విడుదల చేయాలి

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 23 : ఎస్టీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని మాజీసర్పంచ్ రాంలాల్ ఎస్టీ కార్పొరేషన్ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కు కలిసి సివిజ్ఞప్తి చేశారు. సోమవారం ఎస్టీసంఘాల నాయకులతో కలిసి హైదరాబాద్‌లో ఆయన కార్యాలయంలో ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆటపాటలతో చదువులు

లింగాల, డిసెంబర్ 23 : అంగన్‌వాడీల్లో ఐదేండ్ల లోపు బాల బాలికలకు ఆటపాటలతో చదువులు నేర్పడం జరుగుతుందని సూపర్‌వైజర్ గిరిజా అన్నారు. సోమవారం అంబట్‌పల్లిలో ఈసీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్ శాంతమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

డ్రంక్‌డ్రైవ్‌లో జైలు శిక్ష

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 23 : పట్టణంలో డ్రంక్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి జైలు శిక్షను సివిల్ కోర్టు న్యాయమూర్తి కావ్యవిధించినట్లు కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి సోమవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన నర్సింహులు మూడురోజుల జైలుశిక్ష రూ.100జరిమానా, తర్నికల్ తండా మహేందర్‌కు రెండు రోజుల జైలుశిక్ష రూ.100 జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన తాసీల్దార్

తిమ్మాజిపేట, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను తాసీల్దార్ రామకృష్ణయ్య సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వంటగది పరిసరాలను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఆయనవెంట ఎస్‌వో సుజాత తదితరులు ఉన్నారు.

వంటావార్పుతో సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

నాగర్‌కర్నూల్‌లో దీక్షా శిబిరం ఎదుట రోడ్డుపై భోజనం చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 : తమ సమస్యలు పరిష్కరించాలని, రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధికదీక్ష సోమవారం 14వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా జెడ్పీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షలో సోమవారం ఉద్యోగులు వంటావార్పు చేశారు. అక్కడే వండి రోడ్డుపైనే బైఠాయించి భోజనాలు చేసి నిరసన తెలిపారు. తమ దీక్షతో విద్యాశాఖలో అడ్మినిస్ట్రేషన్ దెబ్బతింటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, రోడ్లపై కూర్చొని భోజనాలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి సందీప్, సాయికుమార్, సుధాకర్, కుర్మయ్య, పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆకట్టుకున్న గణితమేళా

గణిత ప్రదర్శనతో అధ్యాపకులు, విద్యార్థులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 23 : తెలకపల్లి మండలంలోని పెద్దపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణితమేళా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా గణిత ఉపకరణాలను ప్రదర్శన చేపట్టారు. విశ్రాంత డీఈవో విజయకుమార్ పాల్గొని ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మురళీమోహనాచార్యులు, కరుణశ్రీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 23 : మండలంలో పెనిమిళ్ల జెడ్పీ ఉన్నతపాఠశాలలో రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, గణితక్విజ్ నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

దోమలపెంటలో..

దోమలపెంట, డిసెంబర్ 23 : మండలంలోని రామానుజన్ జయంతి నిర్వహించారు. సోమవారం ఈగలపెంట డీఏవీ పాఠశాలలో జలవిద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజినీర్ రామసుబ్బారెడ్డి ఆయనచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో ఎస్ఈవోఅండ్ఎమ్ ఆదినారాయణ, ఈఈ రమేశ్, హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు దస్తగిరి రెడ్డి, కృష్ణచైతన్య, అజిత, శ్రీనివాస్, హేమకుమరి, జానయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనిమిళ్ల హైస్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు

ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తున్న సీఈ రామసుబ్బారెడ్డి

ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయాలి

పీడీ ఓబులేశుకు వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్లు

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 23 : ఉపాధిహామీలో పనిచేస్తున్న సీనియర్ మేట్లకు సెమిస్కిల్ మాస్టర్ కేటాయించాలని ఖాళీగా ఉన్న ఫీల్డ్‌అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని జిల్లా పీడీ అధికారి ఓబులేష్‌కు వ్యవసాయ కార్మిక జిల్లా సీనియర్ మేట్ల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. ఉపాధి పథకంలో భాగంగా కూలీలను పని ప్రదేశానికి తీసుకు పోయి ఆన్‌లైన్ ఎన్ఎంఎంఎస్ మాస్టర్ అప్‌లోడ్ చేయడమే కాకుండా మండలకేంద్రాల్లో ఈజీఎస్ కార్యాలయాలకు మస్టర్లు అప్పజెప్పడం అదనపు పని భారమవుతుందన్నారు. గతంలో 20మంది గ్రూపు గానూ ఒక మేటును నియమించి ప్రతి కూలి వెనక అదనపు రూ.2 సెమిస్కిల్ మాస్టర్ కేటాయిస్తే వారన్నారు. కానీ ప్రస్తుతానికి సీనియర్ మేట్లు పనిలో కొనసాగుతూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భాస్కర్, అధ్యక్షుడు శంకర్, మెట్ల సంఘం నాయకులు చెన్‌రాయుడు, బాలస్వామి, కుర్వయ్య పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 23 : పాత జ్ఞాపకాలకు పదును పెడితే వచ్చిన ఆనంద భాష్పాలను చూసిన నేటి తరం కోల్పోతున్న ఆనందాలను గుర్తుకు చేసుకున్నారు. సోమవారం వెన్నచెర్లలో జెడ్పీ పాఠశాలలో *1988-89* పదో తరగతి పూర్వవిద్యార్థులు గురువుల ఆశీర్వదాలు తీసుకొని ఆనందంగా గడిపారు. సమావేశంలో డాక్టర్ కురుమూర్తి, విజయ, జయమ్మ, మోహన్‌రెడ్డి, బాబయ్య, రాఘవచారి, రామరాజు తదితరులు ఉన్నారు.

లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు

బిజినేపల్లి, డిసెంబర్ 23 : ప్రతిఆరోగ్య సూచికలో నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి వెంకటదాసు అన్నారు. సోమవారం మండలంలోని పాలెం, బిజినేపల్లి, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షీకిల్‌సెల్ పరీక్షలను ప్రతిఒక్కరికీ నిర్ధారణ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఆశ కార్యకర్తల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తూ గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అన్నిరకాలా రక్త, సాధారణ పరీక్షలు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామి, ప్రసన్న, మేఘనా రెడ్డి, శివకుమార్, సిబ్బంది చంద్రశేఖర్, యాదగిరి, సుమిత్ర వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

జాతీయ జెండాకు అవమానం

● చెత్తకుప్పలో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 23 : మండలంలోని పల్కపల్లి శివారులోగల ఓ వెంచర్ సమీపంలో జాతీయజెండాకు అవమానం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు బాధ్యతర హితంగా వ్యవహరించి చెత్తకుప్పలో కట్టలు, కట్టలు ముళ్ల పొదల్లో విసిరివేశారు. ఈ సంగతి ఆదివారం అటుగా వెళ్తున్న పాదచారులు గుర్తించడంతో సోషల్‌మీడియాలో వైరల్ చేశారు. అధికారులు స్పందించి జెండాలను భద్రపర్చకుండా నిర్లక్ష్యంతో వ్యవహరించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఆర్డీవో మాధవికి సమాచారం అందడంతో రెవెన్యూ సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించి చెత్తకుండి, ముళ్లలో జెండాలను సేకరించి తీసుకవెళ్లారు.

చెత్తకుప్పలో జాతీయ జెండాలు

పీవీకి ఘన నివాళి



పీవీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 23 : తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహారావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో హౌసింగ్‌బోర్డులోని జైపర శాంతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సునేంద్ర, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రఘునాథ్‌రావు, జగన్‌మోహన్‌రావు, రాజశేఖర్‌రావు, మురళీధర్, రాజశేఖర శర్మ తదితరులు ఉన్నారు.

నేడు ఈ-కోర్టు ప్రారంభం

కల్వకుర్తి, డిసెంబర్ 23 : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం మంగళవారం కల్వకుర్తి మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఈ- కోర్టు ప్రత్యేక చాంబర్‌ను జిల్లా న్యాయమూర్తి రాజేశ్‌బాబు ప్రారంభిస్తారని జూనియర్ సివిల్ జడ్జి కావ్య చెప్పారు. ఈ-చాంబర్ వల్ల కక్షిదారులకు ఎంతో మేలు జరుగుతుందని, కక్షిదారుల కేసుకు సంబంధించిన పూర్వపరాలు, తేదీలను తెలుసుకోవచ్చన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని న్యాయ మూర్తి పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయుల హక్కులకై పోరాటం

చారకొండ, డిసెంబర్ 23 : ఉపాధ్యాయుల హక్కుల సాధనకు యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్రనేత ఎర్రచిన్నయ్య అన్నారు. సోమవారం కేంద్రంలో మండల మహాసభను నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి నూతన పింఛన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడిగా మహిపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాంబిక్ష